తెలంగాణ
ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 11 - 05 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2



(8) The co-option of members shall be made by Council/Corporation by a resolution by simple majority of members present by a voice vote, subject to availability of quorum.

(9) If the members could not be co-opted in the first meeting, another meeting shall be convened for the purpose and the quorum referred in sub-rule (6) applies for this meetingalso.

(10) If the members could not be co-opted in the first two meetings for want of quorum, the members shall be co-opted in the third meeting even without quorum.

# మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ల ఎన్నికకు..

# ఇక మూడో మీటింగే ఫైనల్

- రెండుసార్లు సమావేశమైనా ఎన్నిక కాని సభ్యులు
- గ్రూపు తగాదాలతో కుదరని ఏకాభిప్రాయం
- ఫైనల్ మీటింగ్‌లో కోరం ఉన్నా.. లేకున్నా సభ్యుల ఎన్నికకు ఛాన్స్

ప్రజావారధి/మోత్కూరు

మోత్కూర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ కొలిక్కి రావడం లేదు. ఇప్పటికే కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం రెండు సమావేశాలు నిర్వహించినా ఎన్నిక పూర్తి కాకపోవడంతో ఇక మూడో మీటింగే ఫైనల్ మీటింగ్ అని తెలిసింది. ఆ మీటింగ్ నిర్వహిస్తే కోరం ఉన్నా.. లేకున్నా హాజరైన కౌన్సిలర్లతోనే కోఆప్షన్ సభ్యుల ఎన్నికను పూర్తి చేయవచ్చని మున్సిపల్ అధికారులు అంటున్నారు.

## రెండుసార్లు సమావేశమైనా..

కోఆప్షన్ సభ్యుల ఎన్నిక కోసం ఈనెల 5న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు నిర్వహించిన సమావేశంలో 12 మంది కౌన్సిలర్లకు గాను 11 మంది హాజరయ్యారు. సభ్యుల ఎన్నికపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో సమావేశం మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించగా కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాక పోవడంతో మున్సిపల్ కమిషనర్ సమావేశాన్ని వాయిదా వేశారు. దీంతో మూడు సమావేశాల్లో రెండు సమావేశాలు ముగిశాయి. మోత్కూర్




మున్సిపాలిటీలో 12 కౌన్సిలర్ స్థానాల్లో 9 స్థానాలు గెలిచి మున్సిపాలిటీ కైవసం చేసుకున్న అధికార కాంగ్రెస్‌కు నాలుగు కోఆప్షన్ పదవులు దక్కనున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన 60 రోజుల్లోగా కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి చేయాల్సి ఉంది. ఆ మేరకు మున్సిపల్ అధికారులు నాలుగు కోఆప్షన్ పదవుల కోసం నోటిఫికేషన్ వేసి దరఖాస్తులు ఆహ్వానించగా 16 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## గ్రూప్ తగాదాలతో కుదరని ఏకాభిప్రాయం

యాదాద్రి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు ఉండగా ఐదు మున్సిపాలిటీల్లో కోఆప్షన్ మెంబర్ల ఎన్నిక ఇప్పటికే పూర్తికాగా మోత్కూర్‌లో మాత్రం కాంగ్రెస్‌లో నెలకొన్న గ్రూప్ తగాదాలతో కోఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి కావడం లేదు. ఎంపీ, ఎమ్మెల్యే తమ వారికి పదవులు ఇప్పించుకోవాలని ఒకవైపు పట్టు పడుతుండగా, మరోవైపు కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య కూడా విభేదాలు తలెత్తడంతో ఎవరి పంతం వారు నెగ్గించుకోవడానికి పట్టుబడుతున్నారు. మైనారిటీ కేటగిరీలో ఐదుగురు, జనరల్ కేటగిరి (ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం ఉన్నవారు) లో 11 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఆ రెండు కేటగిరీల నుంచి ఇద్దరు చొప్పున నలుగురిని ఎన్నుకోవాల్సి ఉంది. మైనారిటీ నుంచి..

2లో

ప్రజావారధి
తెలంగాణ
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
సోమవారం
11 - 05 - 2026


# ఇక మూడో మీటింగే ఫైనల్

మొదటి పేజీ తరువాయి..

మైనారిటీ నుంచి ఎంపీ ఎమ్మెల్యే సూచించిన మహమ్మద్ అలీ ఎండి పర్వీన్ సుల్తానా విషయంలో కౌన్సిలర్లు ఎలాంటి అభ్యంతరం చెప్పనప్పటికీ జనరల్ కేటగిరిలో ఎంపిక చేసిన పేర్లపైనే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. ఎమ్మెల్యే సామెల్ పోలినేని ఆనందమ్మ ఎడ్ల శ్రీను లను ఎంపిక చేయగా కాంగ్రెస్ కౌన్సిలర్లు వారి పట్ల సుముఖంగా లేరని చెబుతున్నారు వారి స్థానాల్లో ధర్మాపురం కు చెందిన జెనుకుల కవిత కొండగడపకు చెందిన అంబటి విజయ్ కుమార్ మోత్కూర్ కు చెందిన మాజీ కౌన్సిలర్ కార్పోతుల శిరీష శ్రీనివాస్ గౌడ్ లలో ఇద్దరిని ఎంపిక చేయాలని కొందరు కౌన్సిలర్లు పట్టుబడుతుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నట్టు తెలిసింది గౌడ సామాజిక వర్గం నుంచి ఇప్పటికే ముగ్గురు కౌన్సిలర్లు ఉన్నందున ఇతరులకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు సూచిస్తున్నట్టు తెలిసింది ఎమ్మెల్యే సామెల్ ఆనందమ్మ ఎడ్ల శ్రీను లకు ఇవ్వాలని కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు ధర్మాపురం కొండగడప గ్రామాలకు చెందిన నాయకులకు ఇవ్వాలని పట్టుబడుతుండడంతో ఆ పంచాయతీ తెగడం లేదు పలువురు ఆశావహులు తమకు అవకాశం కల్పించాలని "డబ్బులు పట్టుకొని" కౌన్సిలర్ల చుట్టూ తిరుగుతున్నట్టు తెలిసింది.

## ఫైనల్ మీటింగ్ పై సస్పెన్స్

రెండు మీటింగులు ముగిసి ఆప్షన్ మెంబర్ల ఎన్నికకు ఫైనల్ మీటింగ్ మాత్రమే మిగిలి ఉండడంతో ఆ మీటింగ్ పై సస్పెన్స్ నెలకొంది ఎమ్మెల్యే సామెల్ నిర్ణయంతో కొందరు కాంగ్రెస్ కౌన్సిలర్లు మొదటి నుంచి విభేదిస్తుండడంతో ఎవరు ఎన్నిక అవుతారని అంతా ఆసక్తిగా చూస్తున్నారు ఫైనల్ మీటింగ్లో ఘోరం ఉన్న లేకున్నా హాజరైన కౌన్సిలర్లే కోఆప్షన్ మెంబర్లను ప్రతిపాదించి చెయ్యి ఎత్తి ఎన్నుకునే అవకాశం ఉందని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు కాంగ్రెస్ 9 మంది కౌన్సిలర్లు ముగ్గురు టీఆర్ఎస్ కౌన్సిలర్లు ఉండగా మూడో మీటింగ్ నిర్వహిస్తే హాజరైన కౌన్సిలర్లే కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకునే ఛాన్స్ ఉంది కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు ఫైనల్ మీటింగ్ మాత్రమే మిగిలి ఉన్నందున ఎమ్మెల్యే సామేల్, కాంగ్రెస్ కౌన్సిలర్లు పట్టు విడిచి కోఆప్షన్ మెంబర్లను ఎన్నుకుంటారా లేదా అన్నది చూడాలి.